

## పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో గోవు పర్యావరణ పరిరక్షణలో శాస్త్రీయ విజ్ఞానము అవగాహన కోసం శుక్రవారం విశ్వహిందూ పరిషత్ నాయకులు గో విజ్ఞాన పరీక్షలు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా గోరక్ష ప్రముఖ్ బల్ల దుర్వాసులు మండల విశ్వహిందూ పరిషత్ కటకం తుకారాం, బజరంగ్ దళ్ టౌన్ అధ్యక్షులు దోర్నాల సతీష్, సీత, మణికంత, సూరపల్లి రజనీకాంత్ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజా పక్షం/ఆలేరు :** గురువారం రాత్రి కురిసిన వర్షాలకు ఆలేరు పట్టణంలోని 10,11,12 వార్డుల్లో ఇళ్లు నీట మునిగాయి. దీంతో ప్రజలు నిద్రాహారాలు లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి శుక్రవారం రామచంద్రా రెడ్డి ఆయా వార్డులలో పర్యటించి ప్రజలను విమర్శించారు. అనంతరం బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నష్టం జరిగిన పలు కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కారణంగా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే సహయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనతో బిఆర్ఎస్ నాయకులు పుట్ట మల్లేష్, దయ్యాల సంపత్, పంతం కృష్ణ, జింకలా రామకృష్ణ పాల్గొన్నారు.

## బోధనలో సాంకేతిక డిజిటల్ పరికరాలను వినియోగించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** ఉపాధ్యాయులు బోధనలో సాంకేతిక డిజిటల్ పరికరాలను వినియోగించాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరిఫ్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బౌతికశాస్త్రం కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు సులభతరంగా అర్ధవంతంగా బోధన చేయాలని కోరారు. అనంతరం బౌతికశాస్త్రంలో సెప్టెంబర్ నెలో రిటైర్మెంట్ పొందనున్న సందర్భంగా రాపర్తి రామనర్సయ్యను వారి శిష్యులు నేటి బౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు రాజమహేందర్, శ్రీనివాసరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**ప్రజాపక్షం/కోదాడ:** పర్యావరణాన్నిపరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని వందేమాతరం పౌండేషన్ పౌండర్ రవీందర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలు అన్నారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ నిషేదానికి కృషి చేయాలన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిజిఆర్ సంస్థ 10 లక్షల మంది పిల్లల చేత 50 లక్షలకు పైగా సీడ్ బాల్స్ తయారు చేయించి నల్లమల్ల అడవుల్లో, అడవి ప్రాంతాల్లో మొక్కలను వేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి వర్షపు నీరు కలుషితం కాకుండా సంరక్షణ చేయాలని, ఔషద తోటలు, వృక్షారోఫణ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పదవ తరగతి



విద్యార్థులకు విద్యార్థి సక్సెస్ అంశంపై మోటివేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సలీంషరిఫ్, డిఎస్‌వో ఎల్.దేవరాజు, పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం మార్కేండేయులు, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, మామిడి శంకరయ్య, లింగయ్య, రామకృష్ణ, వీరబ్రహ్మాచారి, చిన్నప్ప, జానకి రామ్, పద్మావతి, ఇందిర, సరిత పాల్గొన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సీతారాం ఏచూరి



**ప్రజాపక్షం/కోదాడ:** మార్కిస్టు మేధావి, బహుముఖ ప్రజ్ఞశాలి కామ్రెడ్ సీతరాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు అన్నారు. శుక్రవారం కోదాడ సుందరయ్య భవన్‌లో సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అని అన్నారు. ఆయన నిరంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాదం కోసం పరితపించే గొప్ప నాయకుడు అన్నారు. పార్లమెంటరి పార్లమెంట్ హేతర పోరాటాల్లో ఆయన గొప్ప పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ జీవితం ప్రారంభించి దేశ రాజకీయాల్లో క్రియశీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, డాక్టర్ సూర్య నారాయణ, కుక్కడపు నళిని, దాసరి శ్రీను, రహిమాన్, నక్కగోపి, కాసాని కిషోర్, రాపోలు సూర్యనారాయణ, వీరాంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

## సచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌పై శిక్షణ

**ప్రజాపక్షం/గుండాల;** విద్యార్థులు, ఉపాధ్యాయులు పర్యావరణహిత ఆలోచనలు పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్‌హెచ్‌విఆర్)పై శుక్రవారం గుండాల మండల కేంద్రంలోని స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మన్నె అగ్గిరాములు మాట్లాడుతూ పాఠశాల్లో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం, హ్యాండ్ వాష్ అలవాట్లు, జీవన నైపుణ్య శిక్షణ, విద్యార్థుల స్వీయ అభివృద్ధి వంటి అంశాలను స్వచ్ఛ హరిత విద్యాలయ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేసి మండలానికి ఉత్తమ పురస్కారం వచ్చేలా ప్రతి ఒక్క హెచ్ఎం కృషి చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ సుమన్ మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాల స్వచ్ఛత పర్యవరణ పరిరక్షణ పాటించడంతో పాటు హరిత పాఠశాలలు నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలో అన్ని పాఠశాలలో ఎస్‌హెచ్‌విఆర్‌పై గ్రేడింగ్ ఇవ్వనుందని అన్నారు.



మంచి గ్రేడింగ్ వచ్చిన పాఠశాలలకు జాతీయస్థాయిలో రూ. లక్ష నగదుతో పాటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ఉచితంగా విహారయాత్ర కల్పించనున్నట్లు తెలిపారు. సర్వేలో భాగంగా పాఠశాల వివరాలు, ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. సర్వేలో పాల్గొన్న ప్రతి పాఠశాలను సంబంధిత అధికారి సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో గుండాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ, రాజు, సిఆర్పి లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా సిఎంను కలిసిన పున్న కైలాష్ నేత



**ప్రజాపక్షం/మునుగోడు:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మునుగోడు మండల కేంద్రానికి చెందిన టిపిసిసి అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత శుక్రవారం జూబ్లీహిల్స్ లో ఆయన నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కామారెడ్డిలో జరిగే బీసీ గర్జనతో బలహీన వర్గాలకు తగు న్యాయం చేయడానికి కట్టుబడి ఉన్నామని, తెలంగాణ సమాజానికి తెలియచేయడానికి ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారున్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఏకైక ప్రభుత్వమని, అలాంటి ప్రభుత్వానికి అందరూ మద్దతు నిలవాలన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడే వారికి తగు ప్రాధాన్యత ఉంటుందని కలిసికట్టుగా సంపూర్ణ విజయం సాధించాలన్నారు. 65వేల ఉద్యోగాలు నింపి చిత్తశుద్ధిని చాటామని అన్నారు.బిఆర్ఎస్, బిజేపిలు కలిసి ఆడుతున్న రాజకీయ డ్రామాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని సూచించారన్నారు. గత ఎన్నికల్లో అంకితభావంతో పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని, వివిధ పత్రికల్లో ప్రభుత్వ పథకాలు పనితీరుపై రాసిన వ్యాసాలను చూసి అభినందించినట్లు తెలిపారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**ప్రజాపక్షం/ఆలేరు :** గురువారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు భారీగా కురిసిన వర్షాలకు ఆలేరు పెద్దవాగు, కొలనుపాక వాగు, ఆలేరు రత్నాల వాగు, బహదూర్ పేట ఈదుల వాగులు వరదలతో పొంగిపొర్లినాయి. దీనితో అర్ధరాత్రి వరకు ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆలేరు పట్టణంలోని 10, 11. 12 వార్డులలో వర్షం నీరు ఇళ్ళలోకి వెళ్లాయి. ఆయా వార్డులలోని ఇల్లు ఇండ్లలోని వస్తువులన్నీ తడిచి ముద్దయ్యాయి. అక్కడి ప్రజలు వంట చేసుకోకుండా నిద్ర లేకుండా నానా అవస్థలు పడినారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో పర్యటించి ప్రజల ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

## నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్




**ప్రజాపక్షం/మునగాల:** ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న ఓ ఆటో యాజమాని వెంకటేశ్వర్లు ఇటీవల తన ఆటోను ఎక్కిన ఓ వృద్ద మహిళ బ్యాంకులో తనవద్ద ఉన్న కొంత నగదును డిపాజిట్ చేద్దామని, ఒక ప్రైవేట్ బ్యాంకు వద్ద దిగి తనతో తెచ్చిన బ్యాగును ఆటోలో మర్చిపోవడం జరిగింది. తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకున్న క్రమంలో వెను తిరిగి చూడటంతో వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్దకు చేరుకుని ఆ మహిళకు బ్యాగును తిరిగి అందజేశారు. అందులో ఒక లక్ష రూపాయల నగదు, రెండు తులాల బంగారంను ఆ మహిళకు అప్పజెప్పి నిజాయితీ చాటుకున్న ఆటోడ్రైవర్‌ను మండల పరిధిలోని నర్సింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ ఆటో డ్రైవర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బారీ లక్ష్మయ్య, చెర్వుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి, వేముల రామయ్య, బొమ్మ యలమంచయ్య, బుద్ది సాయి, అల్లి వెంకటేష్, తోట గిరి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సనాతన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హిందూ ఫౌండర్ ప్రెసిడెంట్ బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని బాలాజీ గార్డెన్స్‌లో రాచర్ల కమలాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 14న బాలాజీ గార్డెన్‌లో సనాతన ధర్మ పరిరక్షణ అలయెన్స్ కమిటి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సాధకులు, స్వామీజీలు, పీఠాధిపతులు వస్తున్నారని తెలిపారు. తమిళనాడులో హిందువుల మీద విష ప్రచారం జరుగుతుందని వీటన్నిటిని అరికట్టే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యామ్, శ్రీదేవి, సలిగంటి వీరేంద్ర, చల్లమల్ల నర్సింహ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో దివ్యాంగుల కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుకుల ఇంటర్వ్యూలు చేయనున్నట్లు ఎంపిడిఓ రామకృష్ణ శర్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా 202425, 202526 గాను మండలంలో వివిధ గ్రామాల నుండి పలువురు దివ్యాంగులు ప్రభుత్వ నుండి సబ్సిడీ రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని వారికి ఈనెల 16వ తారీఖున 11 గంటలకు మండల కేంద్రంలోనిఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు ఉన్నాయని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు విధిగా హాజరు కావాలని కోరారు.



## అదనపు కలెక్టర్ బాధ్యతలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లా అదనపు కలెక్టర్‌గా కొత్తగా నియామకమైన కొలనుపాక సీతారామారావు శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/డిండి; డిండి మండలం నగారదుబ్బ తండాకు చెందిన కరబోతు అచ్చి భర్త గేమ్య కు చెందిన నివాస గృహం బుధవారం కురిసిన అకాల వర్షానికి కూలిపోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన మిత్ర పక్ష పార్టీలైన సిపిఐ , కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన తవక్లాపూర్ రోడ్డు



ప్రజాపక్షం/డిండి; డిండి మండలంలోని నగర దుబ్బ తండా, తవక్లాపూర్ మధ్యన ఉన్న మట్టిరోడ్డు గురువారం కురిసిన భారీ వర్షానికి కోతకు గురైంది. ఈ మార్గాన ప్రయాణించే ప్రయాణికులకు ప్రమాదకరంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మించాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యనమల నవీన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్, తవక్లాపూర్ గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఆదిల్, అంజి, నాగరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు

ప్రజాపక్షం/ రామన్నపేట: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉపాధిహామి, ఐకేపీ సిబ్బందికి ఎంపీడీవో రాములు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఎవరికైనా ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉంటే మహిళలకు ఐకేపీ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని, ఇంకుడు గుంతలు ప్రతి ఇంటికి నిర్మించే విధంగా గ్రామాల్లో మోటివేషన్ చేయాలన్నారు.



# స్వర్ణకారుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి మంత్రి కోమటిరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని విశ్వకర్మ భవన్‌లో ఏర్పాటుచేసిన పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వర్ణకారులు కష్టమర్లకు నాణ్యమైన బంగారు నగలు తయారుచేసి వారికి నమ్మకాన్ని కలిగించాలని అన్నారు. బంగారు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో నగలు చేయించుకునేవారు తగ్గడం జరుగుతుందని దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ మీకు రాయితీ ఇచ్చే విధంగా



మంత్రికి వివరిస్తామని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో స్వర్ణకారులకు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. స్వర్ణకారులంతా ఐక్యమత్యంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : జిల్లాలో రైతులకు యూరియా కొరత ఏర్పడి అనేక అవస్థలు పడుతున్నారు.ఈ నేపథ్యంలో నల్లగొండ మండలంలోని అప్పాజీపేట రైతు వేదిక వద్ద అన్నెపర్తి, బుద్ధారం గ్రామాల రైతులు యూరియా కోసం ఉదయం 5గంటలనుండి పడిగాపులు కాచిన యూరియా మాత్రం దొరకలేదు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ తమ పంట పొలాలను కాపాడుకునేందుకు యూరియా కోసం మూడు గ్రామాలకు చెందిన రైతులు అప్పాజీపేట రైతు వేదిక వద్ద ఉదయం నుండి వేచి చూస్తే సాయంత్రానికి ఒకే ఒక్క యూరియా లారీ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గం లో రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదని యూరియా లేక పంటలు ఆగమవుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# నాణ్యమైన రుచులను అందించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పట్టణ ప్రజలకు నాణ్యమైన రుచికరమైన చాపల పులుసులను అందించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డిలు నిర్వాహకులకు సూచించారు. నల్లగొండ పట్టణంలోని డివికె రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ ఫిష్ పాయింట్ ను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వశక్తితో ఎదిగేందుకు వ్యాపారాలు చేసుకోవడం అభినందనీయమని యువత ఎవరిపైన ఆధారపడకుండా ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఎంఎస్ ఫిష్ పాయింట్ ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. షాప్ నిర్వాహకులు మహమ్మద్ అబ్దుల్ వహీద్, మాజీద్‌లు మాట్లాడుతూ పట్టణంలోని దేవరకొండ



రోడ్‌లో పట్టణ ప్రజలకు రుచికరమైన అన్ని రకాల చాపల పులుసులు,ఫ్రైలు,బోన్ లెస్ చాపలు, నెల్లూరు చేపల పులుసు లాంటి అన్ని రకాల ఫుడ్ ను అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కష్టమర్లు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన జంపాల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. శుక్రవారం లక్ష్మయ్య కుమారుడు 2000/2001 సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది బ్యాచ్‌కు చెందిన మిత్రులు లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆర్థిక సహాయంగా రూ. 15,500లను లక్ష్మ య్య కుమారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జంపాల సోమన్న, యాదగిరి, రవీందర్, శ్రీనివాస్‌గౌడ్, స్వామి, పాండు తదితరులు పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండలంలోని యాద గిరిపల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ గద్దం సత్యనారాయణ సతీమణి గద్దం లక్ష్మమ్మ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు గ్రామానికి చేరుకోని లక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సీపీఐ నాయకులు ఉన్నారు.



## యూరియా కొరతను నివారించాలి

ప్రజాపక్షం/చివ్వెంల : యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంట ఏపు దశకు వచ్చిన సమయంలో రైతుల పంట పొలాలకు యూరియా అవసరమని ప్రభుత్వాలకు తెలిసినా వారికి అవసరమైన యూరియాను అందుబాటులోకి తేకపోవడం విచారకరమన్నారు. యూరియాను కొంతమంది కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం, అధికారులు వారిపై చర్యలు తీసుకొని రైతులకు యూరియా సరిపడ అందేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఖమ్మంపాటి అంతయ్య, ఐతరాజు లింగయ్య, పొదిళ్ళ లింగయ్య, సతీష్, నాగమణి పాల్గొన్నారు.

## ఎర్రబారిన పత్తి చేల పరిశీలన



ప్రజాపక్షం/మునుగోడు: మండల వ్యాప్తంగా ఎర్రబారిన పత్తి చేలను మండల వ్యవసాయ అధికారి పద్మజ మండలంలోని ఎలుగల గూడెం గ్రామంలో ఎర్రబారిన పత్తి చేలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఎర్ర నల్లి లద్దిపురుగు గులాబీ పురుగులు అధికంగా సోకడం వలన పత్తి చేలు ఎర్రబారి రైతులకు తీవ్ర నష్టం వాటిలిందని ఆమె పేర్కొన్నారు. రైతులు సకాలంలో వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. ఆ గ్రామ ఏఈఓ వెంకటేశం, రైతులు సురిగి చలపతి, కట్కూరి వెంకన్న బక్క నరసింహ, కట్కూరి సైదులు సురిగి లింగస్వామి, కట్కూరి లింగస్వామి, సురిగి శివ తదితరులు ఉన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిబంధనలు పెడితే గుణపాఠం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఫీజు రియంబర్స్‌మెంట్‌పై నిబంధనలు పెడితే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు 10వేల లోపు ర్యాంకు వచ్చిన వారికే ఫీజు రియంబర్స్‌మెంట్ అని నిబంధన పెట్టడం వల్ల ఆపై ర్యాంకులు వచ్చిన వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని, ఇప్పుడు ఫేసియల్ బేస్డ్ అటెండెన్స్, 75శాతం హాజరు, ప్రధాన సబ్జెక్టుల ఉత్తీర్ణత వంటి నిబంధనలను పెట్టడం వల్ల పేద, బడుగు, బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం చేయడమేనన్నారు.

## పాఠశాల మౌలిక వసతులు ఎస్‌ఎచ్‌విఆర్‌ఆప్‌లో అప్లోడ్ చేయాలి

ప్రజాపక్షం/తుర్కపల్లి : స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ ఆప్ 2025/26పై స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారిని మాలతి హాజరై మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నటువంటి మౌలిక వసతులు సంబంధించిన ఫోటోలను ఎస్ ఎచ్ వి ఆర్(స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్)ఆప్ ని డౌన్లోడ్ చేసుకొని ఫొటోస్‌ను యాప్‌లో అప్లోడ్ చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి ఒక్క పాఠశాల నుండి ఫొటోస్ యాప్ లో అప్ లోడ్ చేసి తుర్కపల్లి మండలాన్ని జిల్లాలో ముందంజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ స్వరూపారాణి,ఆర్ శ్రీనివాస్, బి బాలమణి,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుపి మంజూశా రాణి పాల్గొన్నారు.

## లక్ష్మణ్ రావు దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** గుడిపల్లి మండలంలోని రోళ్ళకలు గ్రామానికి చెందిన లక్ష్మణ్ రావు దంపతుల విగ్రహాలను బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రామవత్ రవీంద్ర కుమార్ శుక్రవారం అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ రావు మృతి పార్టీకి తీరనిలోటు అని అన్నారు.లక్ష్మణ్ రావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.అనంతరం కోదండపురం గ్రామానికి చెందిన పోలె ముత్యాలు ఇటీవలే మృతి చెందడంతో అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అదేవిధంగా ప్రగాఢ సానుభూతి తెలియజేసి ముత్యాలు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,మండల నాయకులు మునగాల అంజిరెడ్డి,అర్వపల్లి నరసింహా,ముత్యం రావు,ఎర్ర యాదగిరి,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి తదితరులు ఉన్నారు.

## గోవాలో ప్రతిభ చాటిన శ్రీనివాస్ ఛాయా చిత్రం




**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** గోవాలో గత మూడు రోజులుగా నేను సైతం ఛాయా చిత్ర ఫౌండేషన్ ఇండియా వారు నిర్వహించిన వర్క్షాప్‌లో మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామానికి చెందిన ఛాయా చిత్రకారుడు బొంగరాల శ్రీనివాస్ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ చారి, అధ్యాపకులు గొల్లపెల్లి సిద్దార్థ శ్రీనివాస్ తీసిన చిత్రాలను కొనియాడారు.ఇందుకు గాను ఛాయాచిత్ర పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన బొంగరాల శ్రీనివాస్‌ని అభినందించారు. ప్రముఖ ఛాయా చిత్ర కారులు కుర్మ గంగాధర్,ఎంవి రాదా క్రిష్ణ మూర్తి,పలువురు పాల్గొన్నారు.

## 16 నుంచి అక్టోబర్ 15వరకు పోషణ మాసం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నెల 16 నుంచి అక్టోబర్ 15వరకు పోషణమాసం నిర్వహించనున్నట్లు సీడీపీవో రేఖల మమత శుక్రవారం తెలిపారు. ఈనెల 16న అంగన్‌వాడిల వారీగా గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రుల సలహా సమావేశం, 17న ఓబెసిటి, చక్కెర, నూనె తక్కువ వాడకంపై అవగాహన, 18న బీఎంఐపై సమావేశం, 19న పోషకాహార ప్రతిజ్ఞ, 20న ఏపీపీఏఆర్ఐడీ, ఎబీహెచ్ఏఐడీ అవగాహన, 21న కథలు చెప్పడం, 23న స్వదేశి బొమ్మల తయారీ, 24న ముర్రుపాలు ప్రాధాన్యత, అక్టోబర్ 1న ఆకలి పరీక్షలు, 2న యోగ సెషన్స్, 3న గ్రామసభలు, 4న పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, 6న గృహ సందర్శన, 11న అంగన్‌వాడిల పారిశుద్ధ్యం, 13న ఆటలపోటీలు, 15న కౌన్సిలింగ్, 16న జంక్ ఫుడ్ అవగాహన ఉంటుందన్నారు.

## విజిలెన్స్ అధికారుల తనిఖీ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రేషన్ దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు శుక్రవారం మండలంలోని పలు చౌకధరల దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కొందరు డీలర్లు రేషన్ బియ్యం బదులు లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చి వారే కొనుగోలు చేస్తున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహసిల్దార్ రఘునందన్, విజిలెన్స్ అధికారులు యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## గొర్రెలకు బీమా సౌకర్యం కల్పించాలి



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** గొర్రెల, మేకలకు ఇన్సూరెన్స్, ప్రమాద బీమా సౌకర్యం ను ప్రభుత్వం కల్పించాలని కోరుతూ గొర్రెల మేకల పెంపకదార్ల సంఘం జిల్లా కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భువనగిరి మండలంలోని ముస్తానపల్లి గ్రామంలో గురువారం రాత్రి కారు ప్రమాదంలో సుమారు 15 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 10 గొర్రెలు గాయాల పాలయ్యాయి. ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆయన జింపియస్ మండల కమిటీతో కలిసి, గ్రామానికి వెళ్లి, సంఘ నాయకులతో కలిసి గాయపరిచిన కారు యజమానితో మాట్లాడి ప్రమాదంలో గాయపడిన వడ్డే బీరప్ప కుటుంబానికి సుమారు రెండు లక్షల 25 వేల రూపాయలను నష్టపరిహారంగా ఇప్పించారు. గొర్రెల మేకల సంబంధించిన డాక్టర్ను పిలిపించి గాయపడిన గొర్రెలను ట్రీట్మెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు గొర్రెల మేకలకు, గొర్రెల మేకల పెంపకం దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ సౌకర్యం ఉండేదని, గత బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల మేకల పెంపొందారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాక జహంగీర్, మండల సహాయ కార్యదర్శి వడ్డే జమదగ్ని, సంఘ నాయకులు వడ్డే రమేష్, వడ్డే అంజయ్య, కొమురయ్య, లక్ష్మ య్య , మల్లయ్య శ్రీశైలం, వడ్డే పాండు వడ్డే నరేష్ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానం



**ప్రజాపక్షం/వేములపల్లి:** ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న శెట్టిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,తెడ్ల రఘు,చల్లభట్ల మాధవరెడ్డిలను శుక్రవారం శెట్టిపాలెం గ్రామపెద్దలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, రమాదేవి లతో బాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.పాఠశాల శాశ్విత దాత చల్లబోట్ల మాధవ రెడ్డి శుక్రవారం నాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్స్, పరీక్ష పాడ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమం లో వేములపల్లి మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్, మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, రమాదేవి,సత్యనారాయణ తెడ్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల రూ.4వేల పింఛన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల మేనిఫెస్టోలో కల్లు గీత కార్మికుల ఉన్న పెన్షన్ 2వేల రూపాయల నుండి 4వేల రూపాయలకు పెంచి అందిస్తామని చెప్పి,ఇప్పటికీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఇవ్వలేదని, తక్షణమే ప్రభుత్వం గీత కార్మికుల పెన్షన్ 4వేల రూపాయలు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుర్కపల్లి పట్టణంలోని రంగా ఫంక్షన్ హాల్ లో కల్లు గీత కార్మిక సంఘం 10వ మండల మహాసభ మారగోని శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగన మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షులు రాగిర్ కృష్ణయ్య, మండల గౌరవ అధ్యక్షులు కొక్కొండ లింగయ్య మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్. మండల ఆఫీస్ బేరర్లు కూరేళ్ల రాజాలు, బబ్బురి శోభ, లింగంపల్లి విజయ్ పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు

**ప్రజాపక్షం/మునగాల:** భూమికోసం, భుక్తికోసం, పేద ప్రజల వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బచ్చలకూర స్వరాజ్యం రామ్‌చరణ్, బి.మంగమ్మ, ఉపేందర్, గోపయ్య, కోటయ్య, సుందరయ్య, రాములు, ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సికిందర్, షేక్ నబీ, నాగమణి, లలిత, రజిత పాల్గొన్నారు.



## బుచ్చిరెడ్డికి నివాళి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోని సింగారం గ్రామం కాల్వపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిల్లాల బుచ్చిరెడ్డి గుండెపోటుతో మృతి చెందగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్, నాయకులు కోరే భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు పల్సం శ్రీరాములు పాల్గొన్నారు.





## ఏచూరి ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం మాజీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టెపు సైదులు, మండల కార్యదర్శి కందుల సుందర మౌలేశ్వర్ రెడ్డి, ఎస్‌కె జానిమియా, మస్తాన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** తెలుగు నేలపై జన్మించిన సిపిఐ(ఎం) పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్,కొప్పు శ్రవణ్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కట్ట రామచంద్రం,అర్ధం శ్రీనివాసు, మిర్యాల రాములు, దండు శంకరయ్య, శంకర్, శాఖ కార్యదర్శిలు నాగరాజు, శ్రీను, గోపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ రామన్నపేట:** అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచూరికి మనమిచ్చు ఘన నివాళి అని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. శుక్రవారం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, ఎండి.రషీద్, నాగేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్‌కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని, సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి సిపిఎం పార్టీ ఆఫీసులో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ, తూటి వెంకటేశం, సిఐటియు నాయకులు కట్కూరి వెంకటేశం, పల్లె విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/మర్రిగూడ:** సిపిఐ(ఎం) పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామలింగాచారి, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య. కృష్ణయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.






# దసరా ఉత్సవాలకు కుదిరిన ముహూర్తం

**- నవదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు**
**- ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**
**- ఈ నెల 21 నుండి బతకమ్మ సంబరాలు ప్రారంభం**



**ప్రజాపక్షం/భద్రాచలం :** దసరా ఉత్సవాలకు స్థానిక భూపతిరావు కాలనీలో కొలువై ఉన్న శ్రీ నవదుర్గ అమ్మవారి ఆలయంలో ముహూర్తం కుదిరింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ పనుల ప్రారంభ సూచికగా పాలకర్రను ప్రత్యేక పూజల నడుమ ఏర్పాటు చేశారు. ముందుగా అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు కాలనీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని దూపదీప నైవేద్యాలు సమర్పించిన అనంతరం అమ్మవారికి హారతులు పట్టారు. దసరా ఉత్సవాలు అంటే నవరాత్రుల పాటు (తొమ్మిదిరోజులు) పండగ వాతావరణం నెలకొంటుంది. దీనిని శరన్నవరాత్రి మహోత్సవాలుగా పిలుస్తుంటారు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ సుద్ధ నవమి వరకు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేసి పూజలు జరుపుతారు. ఆ మరుసటి రోజు విజయదశమి వస్తుంది. దసరా ఉత్సవాల్లో అమ్మవారు పరాశక్తి, ఆదిశక్తిగా భక్తులతో పూజలు అందుకుంటుంది.

### 21 నుండి బతుకమ్మ...

తెలంగాణ సంప్రదాయం ప్రకారం ఈనెల 21వ తేది నుండి బతుకమ్మ పండుగ ప్రారంభమై 30వ తేది నాటికి ముగుస్తుంది. కాగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుండి దసరా సంబురాల్లో పెద్ద ఎత్తున మార్పులు చోటు చేసుకున్నాయి. దసరా సందర్భంగా బతుకమ్మ సంబురాలను తెలంగాణ తొలి ప్రభుత్వం సాంప్రదాయ ప్రతీకగా ప్రారంభించింది. తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రకాల బతుకమ్మలతో ఆలయాల వద్ద పూజలు నిర్వహిస్తారు. మొదటిది ఎంగిలిపూల బతకమ్మ, అటుకుల బతకమ్మ, ముద్దపప్పు బతకమ్మ, నానబియ్యం బతకమ్మ, అట్ల బతకమ్మ, అలిగిన బతకమ్మ, వేపకాయ బతకమ్మ, వెన్నముద్దల బతకమ్మ, తొమ్మిదోరోజు సద్దుల బతకమ్మ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నవదుర్గ అమ్మవారి ఉత్సవ కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తోంది.

### 1988 నుండి నిర్విరామంగా...

భూపతిరావు కాలనీలో ఉన్న నవదుర్గ అమ్మవారి ఆలయంలో 1988లో ఏర్పాటు చేశారు. ఇక్కడ అప్పట్నించి 37 సం.లుగా ప్రతీ ఏటా ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. అప్పటి తరం వారి పిల్లలు దీనిని వారసత్వంగా కొనసాగిస్తున్నారు. కాగా సర్వమతాలకు చెందిన ఆలయాలు కాలనీలో ఉండటంతో ఈ ఉత్సవాల సమయంలో అన్ని కుటుంబాల వారు ప్రోత్సహిస్తుంటారు. ఈ ముహూర్త కార్యక్రమంలో దలాయి ప్రసాద్, కిషోర్, సలీం, జిన్న, ఆనంద్, శ్రీను, సంతు, సంధ్య, రమాదేవి, రమణ, జ్యోతి, రమ, పాషా, పర్వీన్‌తో పాటు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే జారే



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు పలు సంక్షేమ పథకాలు అందజేయటమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా విడతల వారీగా అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నిరూపించామన్నారు. ఇందిరమ్మ ఇల్లు విడతల వారీగా అర్హులైన పేదవారికి ఇచ్చి తీరుతామన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్‌ఎస్ నాయకులు రైతులకు యూరియా కొరత ఉన్నదని ఆరోపణలు చేయడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. బీసీలకు 42శాతం ఇచ్చే విధంగా కృషి చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అనంతరం బెండాలపాడు గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో హస్తాల వీరన్న ఆలయం వద్ద భోజన కార్యక్రమంలో మండల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, ఆ పార్టీ నాయకులు బోజ్య నాయక్, అశ్వారావుపేట సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్ష, తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, ప్రసాద్, సారేపల్లి శేఖర్, కిరణ్‌రెడ్డి, బొర్రా సురేష్, సంక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, శిథిలమైన భవనాల స్థానంలో నూతన నిర్మాణాలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం ఐడిఓసిలోని సూపరింటెండెంట్ శ్రీధర్‌కు శుక్రవారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ జిల్లాని అన్ని ప్రభుత్వ బడుల్లో అరకొర వసతులున్నాయని, కనీస మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ విద్యార్థులు వానకు వలవల, ఎండకు విలవిల్లాడుతూ చదువులకు దూరమవుతున్నారని అన్నారు. మౌళిక సదుపాయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ విధంగా అందిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు చొరవ చూపి ప్రభుత్వ విద్యారంగాన్ని బ్రతికించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్‌కే షాహిద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపల్లి పవన్‌సాయి, వినయ్. సంజయ్, నాజిర్ పాల్గొన్నారు.

# భారతీయ భావనకు ప్రతిరూపం సీతారాం ఏచూరి



**ప్రజాపక్షం/కారేపల్లి:** భిన్న సంస్కృతులు, భాషలు, ఆచార సాంప్రదాయాలు, కులాలు, మతాలు, ప్రాంతాలు అనేక రకాలకు నిలవైన భారతీయత అనే భావనకు నిజమైన ప్రతిరూపం సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు కొనియాడారు. శుక్రవారం కారేపల్లిలో సిపిఎం ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్టు సిద్ధాంతవేత్త కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సిపిఎం సింగరేణి మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి భిన్నత్వంలో ఏకత్వం అయినా భారతీయతను కాపాడుటకై తన జీవితకాలమంతటిని అంకితం చేసిన సీతారాం ఏచూరి బాటలో నడవడమే అయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అలాంటి భావనకు ప్రతిరూపమైన భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆ ప్రయత్నాన్ని గత ఎన్నికల్లో ఇండియా కూటమిని నిర్మించడం ద్వారా సీతారాం ఏచూరి అడ్డుకున్నారని దానిలో భాగంగానే 400 సీట్లు వస్తాయని విర్రవీగిన పాలకపక్షం గతం కంటే సీట్లు తగ్గిపోయాయని ఇతరుల మీధ ఆధారపడి ప్రభుత్వాన్ని నిలుపుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్ పూలమాల వేయగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, ముక్క సీతారాములు, హామాలి మేస్త్రీ, ఆరెల్లి శ్రీరాములు, సైదులు, సంపత్, ఎంకన్న, బాబు, రాములు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లిలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని డాక్టర్ సంఘమిత్ర, డాక్టర్ రేవంత్ సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ సైదులు పాల్గొని, వైద్య బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈసందర్భంగా రోగులకు ఛాతీ ఎక్స్‌రేలు, నేత్ర పరీక్షలు, ఉచిత వైద్య పరీక్షలు, ఔషదాలు, ఆరోగ్య అవగాహన అందించారు. స్థానిక ప్రజలు ఈ శిబిరాన్ని ఎంతో ఆదరంగా స్వీకరించి, తమ గ్రామాల వద్దకే నిపుణుల వైద్య సేవలు అందించినందుకు ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 395 మంది ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంఈవో శాంతారావు, ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలసిబ్బంది, పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యా సంస్థల నందు ఈనాడు వారు విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు 100కు పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీలో పాల్గొని తమ సామర్థ్యాలను నిరూపించుకోవాలని కోరారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం అంతే కాదు విద్యార్థులకు తమ ప్రతిభను చాటు కొనుటకు మంచి సదవకాశమని, కనుక ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి ఆర్ వర్ష, ద్వితీయ బహుమతి ఎం స్వాతిక, తృతీయ బహుమతియు విష్ణు ప్రియలు గెలుపొందారు. బహుమతులను బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్‌ఆర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ బిఎన్‌ఆర్, హెడ్ మిస్సెస్ బి స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దుద్దుకూరి గోపయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** దుద్దుకూరి గోపయ్య మృతి బాధాకరమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం దుద్దుకూరు గోపయ్య అనారోగ్యం మృతి చెందారు. కాగా గోపయ్య భౌతిక గాయానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి సంతపాన్ని తెలిపారు. వాకి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంటనే సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కే చాంద్ పాషా, సిపిఐ నాయకులు ఎల్లంకి మధు, పాటి వీరభద్రమ్, తదితరులు నివాళులర్పించారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల కేంద్రంలో యూరియా పంపిణీ లో నిరసనలు చేపట్టారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శుక్రవారం యూరియా పంపిణీ పోలీసులు పహారా చేపట్టారు. గత మూడు రోజుల క్రితం రైతులకు కూపన్లు జారీ చేశారు. కాగా మొత్తం 300 మంది రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో రైతుకు కట్ట చొప్పున అందించారు. కాగా అధికారులు కూపన్లు జారీ చేసే సమయంలో సీరియల్ నెంబర్లు డబులు వేయటంతో వివాదం జరిగింది: నెంబర్ పిలిచిన సయమంలో ఇరువురు రైతులు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వివాదం తారా స్థాయిలో జరిగింది. గంటల తరబడి క్యూలో నిలుచుంటే ఒక్క కూపన్ ఇచ్చారు. ఇప్పుడు అది కూడ ఇవ్వకుండా డబుల్ నెంబర్లు వచ్చాయని అధికారులు, పోలీసులు అడ్డుకోవటం పట్ల రైతులు అగ్రహాం వ్యక్తం చేశారు. ఓ రైతు సొసైటీ ప్రధాన ద్వారం వద్ద నేల పై పడుకుని నిరసన తెలిపారు. పోలీసులు సదరు రైతు ను హెచ్చరించారు. అయినప్పటీకీ రైతులు నిరసన కార్యక్రమం ను చేపట్టారు. అధికారులు జోక్యం చేసుకుని రైతుకు కట్ట ను అందించేందుకు అంగీకరించటంతో నిరసన విరమించారు.

# జానయ్యకు యాదవ సంఘం నివాళి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని అనాసాగరం గ్రామానికి చెందిన గొర్రెల పెంపక దారుల సంఘం మాజీ అధ్యక్షుడు నోముల జానయ్య గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అయన మాట్లాడారు జానయ్య మృతి యాదవ్ సంఘానికి తీరని లోటున్నారు. యాదవ్ సంఘం కుటుంబానికి ఎళ్లావేలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో గొర్రెల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, కార్యదర్శి యాడ్ల తిరుపతి రావు, యాదవ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లెబోయిన శ్రీనివాస్ రావు, యాదవ్ సంఘం మండల కార్యదర్శి కనకబండి రమేష్, మన్నెం కృష్ణ,బాలిన కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

